www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 13 సెప్టెంబర్ 2023



గృహ రుణాల మంజూరుపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో కేటాయించబడిన ఎ.పి.టిడ్కో గృహాలకు సంబంధించి రుణాల మంజూరు పురోగతిపై కమిషనర్ వికాస్ మర్మత్ సమీక్షించారు. నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో హౌసింగ్, మెప్మా, నగర పాలక సంస్థ హౌసింగ్ విభాగం అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ గృహాలు తీసుకునేందుకు ఆసక్తత చూపిన లబ్దిదారుల స్థానములో కొత్త వారిని ఎంపిక చేయాలని సిబ్బందిని ఆదేశించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, మెప్మా పి.డి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్, సి.ఎమ్. ఎమ్.ఎస్, సి.ఓ స్ , నగరపాలక సంస్థ, హౌసింగ్ విభాగము సూపరింటెండెంట్ అధికారులు ఉన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ వికాస్ మర్మత్

మీ ఓటు జర భద్రమేనా..!

- ○వైసిపి నేతల కనుసైగల్లో బిఎల్ఒలు
- ○ఇంటింటికి పరిశీలన అంతంత మాత్రం
- ○ సచివాలయ ఉద్యోగుల ఆందోళన
- ○కలెక్టర్ ఆదేశించినా అక్రమాల

2024 ఎన్నికలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ప్రతి ఒక్క ఓటు విజయానికి కీలకమే. వైసిపి 175కి 175 సీట్లు మావే అంటున్నారు. టిడిపి సజావుగా ఎన్నికలు జరిగితే మనదే విజయం అంటున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఓట్ల చేర్పులు, మార్పుల విషయంలో కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కింది స్థాయి అధికారుల పనితీరుపట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ సచివాలయాల సిబ్బంది, ఉద్యోగులు అనుసిత్వం స్థానిక వైసిపి నేతలతో టచ్‌లో ఉన్నట్లు విమర్శలు వస్తున్నాయి. హోటళ్లు, కేఫ్‌లు, ఇతర రహస్య ప్రదేశాల్లో ఈ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా జరుపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇటీవల సంగం మండలంలో కడకకు చెందిన వైసిపి నేతలు స్థానిక వాలంటీర్లతో ప్రత్యేకంగా సమావేశం కావడం తెలిసిందే. విలేరులకు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరు ఓటు భద్రంగా ఉందోనోనే అనుమానం కలుగుతుంది. ఇంటింటికి సర్వే పరిశీలన జరగడం లేదని తెలుస్తోంది. కలెక్టర్ హరినారాయణన్ ఎలాంటి అవకతవకలు జరగడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేసినా చోటా నాయకులతో కలిసి తిరుగుతున్నట్లు తెలుస్తోంది.

ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్ హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు రాజకీయ పార్టీలు తహతహలాడుతున్నాయి. ఇదే సమయంలో ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు చేయాలని ఆదేశాలతో ఇందుకోసం ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేశారు. జిల్లాలోని నెల్లూరు, నెల్లూరు రూరల్, కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల్లో 19,23,683 మంది ఓటర్లు ఉన్నారు. గతంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పది నియోజవర్గాలకు ఎన్నికలు జర్గ్గా, ప్రస్తుతం ఓట్లు విభజించారు. ఫారం 6,7, 8 కింద ఓటర్లు చేర్పులు, తొలగింపు, సరిచేసుకోవడం వంటి వివరాల కోసం అవకాశం కల్పించారు. ఏప్రిల్ 15 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఈ ప్రక్రియ జరిగింది. గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో వైసిపి మినహా ఏ ఇతర రాజకీయ పార్టీలు ఎన్నికల గురించి పెద్దగా పట్టించుకోలేదు. ఆరోజు జరిగిన గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైసిపి నేతలు భారీ మొత్తంలో ఓటర్లను చేర్పించారని తెలుస్తోంది. అప్పటి ఎన్నికల్లో వైసిపి అఖండ విజయం సాధించింది.

వస	నియోజవర్గం	ఫాం 6,	ఫాం 7
1.	కందుకూరు	5,838	8,489
2.	కావలి	5,464	6307
3.	ఆత్మకూరు	6534	8019
4.	కోవూరు	3852	5578
5.	నెల్లూరుసిటి	8972	13,903
6.	నెల్లూరు రూరల్	7485	6764
7.	సర్వేపల్లి	5158	8049
8.	ఉదయగిరి	5201	5930
	మొత్తం	48,502	63,039

ఇప్పుడు 2024 ఎన్నికలు కీలకం కావడంతో ప్రతి ఓటు ప్రాధాన్యత సంతరించుకుంది. అధికారపార్టీ తమకు అను కూలమైన ఓట్లు చేర్పించుకోవడం, వ్యతిరేకమైనవి తొలగించడానికి ప్రాధాన్యత ఇస్తుందనే విమర్శలున్నాయి. గతంలో ఎప్పుడు ఏ కుటుంబం, ఏ పార్టీకి అనుకూలంగా ఉందనే విషయం తెలిధం. ఇటీవల వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ వచ్చిన తరువాత ఇళ్ల వారీగా ఏ పార్టీకి అనుకూలంగా ఉన్నారనే విషయం గుర్తిస్తు న్నారు. ఇటీవల సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పనితీరు ఎలా ఉందనే విషయాలను ఫోన్ల ద్వారా సర్వే చేస్తున్నారు. ఇక్కడే ఏదో మతలబ్ ఉందనే విమర్శలు వస్తున్నాయి. కలెక్టర్ హరి నారాయణన్ ఇటీవల వరుసగా నియోజ కవర్గ ఎన్నికల అధికారులు, రాజకీయపార్టీలతో పదే పదే సమీక్షలు నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలు జరగకూడదని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్‌కు మా విషయం తెలియదు కదా అనే ఉద్దేశంతో స్థానిక అధికారపార్టీ నేతలతో మిలకాత్ అవుతున్నారనే తెలుస్తోంది. ఉద్యోగం ఉండలాన్న, స్థానికంగా పనిచేయాలన్నా స్థానిక నేతల సిఫార్సులు అవసరం కావడంతో వారి చెప్పినట్లు పనిచేస్తు న్నారనే విమర్శలు వస్తున్నాయి. ఈనెల 15వతేదీ లోపు ఓటర్ల సవరణలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఏం జరుగుతుందో చూడాలి.

భారీగా చేర్పులు, మార్పులు..!

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఏప్రిల్ 15 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఈ ప్రక్రియ సాగింది. జిల్లా వ్యాపితంగా 19,24,932 మంది ఉన్నారు. ఇందులో స్త్రీ 9,79,386 మంది, పురుషులు 9,45,294 మంది ఉన్నారు. జిల్లా వ్యాపితంగా 2303 పోలింగ్ స్టేషన్లు, 2303 బిఎల్ఒలున్నారు. ఫాం-6 కింద 48,502 మంది, దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 8,749 ఓట్లు అనుమతించారు. 1892 తిరస్కరించారు. 37,861 ఓట్లను పెండింగ్‌లో పెట్టారు. ఫాం -7, కింద 63,039 మంది నమోదు చేసు కున్నారు. ఇందులో 2,920 మంది అనుమతించడగా, 948 తిరస్కరించారు. 59,171 దర ఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కర్ రావును విజయవాడ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

విద్యుత్ శాఖ ఎస్ఇగా విజయన్

ప్రజాశక్తి-నెల్లూరు

చిత్తూరు జిల్లా పుంగనూరులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఆపరేషన్) పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా ఇవ్వడం, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలుచేయడం, విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా నివారించడం అంశాలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ అందరి సహకారం తో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఈ విజయన్‌ను అధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులు,అసోసియేషన్ నాయకులు మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు

మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

బంద్ విజయవంతం : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు :నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం.. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. మంగళవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాకూడదని వైసిపి నేతలు కోరుకోవాలన్నారు. తమ నాయకుడు నారా చంద్రబాబు రిమాండ్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేసిన బంద్ విజయ వంతమైందన్నారు. మాజీ కార్పొరేటర్ ఉచ్చిభువనేశ్వర ప్రసాద్,కప్పిర శ్రీనివాసులు పుట్ట అజయ్ రెడ్డి,కువరపు బాలాజీ,పెంచిల్ చౌదరి,అంచురు శ్రీనివాసులునాయుడు, మొయుదిన్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా ఓటరు జాబితా సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఓటరు జాబితాపై ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించడంతో పాటు నిర్ధేశించి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా, కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ , రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమై ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా రీ వెరిఫికేషన్ ఆఫ్ డిలీషన్స్, రాజకీయ పార్టీలు సమర్పించిన చనిపోయిన, డూప్లికేట్, బోగస్ ఓట్ల జాబితాపై వివరణ, హౌస్ టు హౌస్ వెరిఫికేషన్, ఎపిక్ జనరేషన్ అండ్ స్టేటస్, పెండింగ్‌లో ఉన్న ఫారం-6,7,8 వివరాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టర్ ఛాంబర్ నుండి కలెక్టర్ యం. హరి నారాయణన్ పాల్గొని జిల్లాలో చేపడుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమ వివరాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. రీ వెరిఫికేషన్ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, తొలగింపులు కరెక్ట్ గా జరిగాయా లేదా అనేది ఇంటింటి పరిశీలన పటిష్టంగా చేపడు తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ ఉన్నారు.

కేసులకు భయపడం..

అందరికీ పార్టీ అండగా ఉంటుంది.. - టిడిపి నేత బీద రవిచంద్ర

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం అదినేతపై అక్రమ కేసులు పెట్టిందని, పోరాడే ప్రతి కార్యకర్త, నేతలపైనా కేసులు పెడుతున్నారని, అలాంటి వాటికి భయపడే ప్రసక్తే లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో నేతలు, కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ పోలీసులు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, పార్టీ అధినాయకుడి పై ఉన్న ప్రేమతో ముందుండి పోరాడినా ప్రతి ఒక్కరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు. పార్టీ ఏ కార్యక్రమం చేసిన కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని, . ఎంతో మంది కార్యకర్తలు కేసులతో పోరాడలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. నెల్లూరులో ఏ పోరాటం చేసినా గజగజ లాడేది. ప్రతి ఒక్కరిలో పోరాడే ధైర్యం ఎక్కువగా ఉన్న కేసుల పరిణామాలకు భయపడుతున్నారన్నారు. .పార్టీ అధికారంలోకి రాగానే వైసీపీ పెట్టిన అక్రమ కేసులను రద్దు చేస్తామని, ప్రతి .కార్యకర్త కేసుల విషయం జిల్లా కార్యాలయం చూసుకుంటుం దన్నారు. టీడీపీ నాయకుల పై పెట్టే అక్రమ కేసుల కోసం ప్రత్యేక నిధి ని ఏర్పాటు చేస్తామని, కార్యకర్తల కేసుల నిధి కోసం తన వంతు గా 10 లక్షలు ఇస్తున్నానని ప్రకటించారు. .చిత్తూరు లో పరిస్థితి చాలా ఘోరంగా ఉందని, అందుకే కార్యకర్తల కేసుల కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేశామన్నారు...టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జరుగుతున్న పరిణామాలు దష్ట్యా అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. బాధా ఆవేదన మన మనసులో ఉంటే సరిపోదని, వాటిని మనం వ్యక్త పరచాలన్నారు. బంద్ విజయవంతం అయినా, చాలా చానల్స్ ఇంకా బాగా చేయొచ్చు అంటున్నాయని, దౌర్జన్యాలు చేయడం దొమ్మీ లు చేయడం టీడీపీ ఆలోచన కాదన్నారు... చంద్రబాబు పై జరుగుతున్న దుర్మార్గపు చర్యల గురించి సామాన్య ప్రజలకు వివరించాలని, . వారితో కలిసి పోరాడాలని, పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రి పి.నారాయణ, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, నేతలు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎం.సుబ్బానాయుడు, చెంచల్ బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరు : ఉలవపాడు ప్రాజెక్టు ఐసిడిఎస్ అధికారిని విజయ్ కుమారి గుడ్లూరులో ఐదు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడు, నాలుగు కేంద్రాలలో పిల్లల శాతాన్ని పెంచాలని సిడిపిఒ సూచించారు.రికార్డులు తనిఖీ చేశారు. నాలుగో కేంద్రంలో పిల్లల శాతం గణనీయంగా తగ్గడంపె ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. తల్లులకి, చిన్నారులకి పౌష్టికాహారం సకాలంలో అందజేయాలని ఆమె కోరారు అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

యువకుడు మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు : ఉద్యోగం రాలేదని నిరాశ చెందిన గుడ్లూరు మండలం గుండ్లపాలెం గ్రామంలో మంచికల పా టి కిరణ్ (20) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. గమనించిన స్నేహితులు కొందరు యువకుడిని కందుకూరు కోటారెడ్డి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ యువకుడు మంగళవారం మతి చెందినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. యువకుడు మతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాములు తెలిపారు.

ఇంటింటా సర్వే

గుడ్లూరు : వ్యాధులను గుర్తించి సరైన వైద్యం మందులు అందించేందుకు వీలుగా ఈనెల 15వ తారీకు నుంచి ఇంటింటి సర్వే చేపట్టాలని వైద్య అధికారి డాక్టర్ మారుతీ రావు అన్నారు స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో వై వెంకటేశ్వర్లు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది రోగులను గుర్తించి వారికి ఉన్న వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. తహశీల్దార్ సూర్యనారాయణ సింగ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-కందుకూరు :టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు తర్వాత భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి నేతలు మంగళవారం ఒంగోలులోని బందావనం ఫంక్షన్ హాలులో సమావేశమయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలు, సహచర ఇంచార్జ్ లతో కలిసి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమావేశానికి హాజరయ్యారు. సమావేశం అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. ట్రోవగుంట వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

రక్తహీనత నివారణకు చర్యలు

ప్రజాశక్తి -పొదలకూరు : మహిళల్లో రక్తహీనతను తగ్గించి ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని పొదలకూరు బిట్ - 2 సచివాలయ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ఎంఎల్ హెచ్ పీ బీ. మణిచందన, ఎఎన్ఎం హైమావతి పేర్కొన్నారు. మహమ్మదాపురం పిహెచ్‌షి డాక్టర్ నరసింహ రావు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలలోని బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి, రక్త శాతాన్ని నమోదు చేసుకొని విద్యార్థులకు వారి బ్లడ్ పర్సంటేజ్‌ను తెలిపారు. రక్త హీనతతో బాధపడు తున్నవారికి తగిన మందులు ఇచ్చి వారికి అవసరమైన చికిత్స ప్రభుత్వపరంగా అందించనున్నట్లు తెలిపారు. ఆశాలు అనిత కుమారి ప్రభావతి పాల్గొన్నారు.

15,16 తేదీల్లో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలను ఈ నెల 15,16 తేదీల్లో నగరంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ పేర్కొన్నారు. మంగళవారం ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. ముఖ్యంగా దేశంలో నూతన జాతీయ విద్యావిధానం రద్దు కోసం, పాఠశాలల హేతిబద్ధీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశామన్నారు. జిల్లా అధ్యక్షుడు పవన్ కిషోర్,నగర అధ్యక్షులు శివంవర్మ, ఆకాష్,మౌళి, ప్రతాప్,సాయి, ప్రేమ్ ఉన్నారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు

వర్షాకాలపు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నగర వ్యాప్తంగా డ్రెయిన్ కాలువల్లో పూడికతీత పనులు, మురుగు పారుదలకు చర్యలు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టిసారించి, పారిశుధ్య సమస్యలను పరిష్కారించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ బంగ్లా, డికె మహిళా కళాశాల, కె.వి.ఆర్. కూడలి, ఆర్‌టిసి బస్టాండు, మద్రాస్ బస్టాండ్, కూరగాయల మార్కెట్, బారకాస్, కోటమిట్ట మెయిన్ రోడ్, మూలాపేట తదితర ప్రాంతాలను మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికంగా జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించి అధికారులు, సిబ్బందికి వివిధ సూచనలు జారీ చేశారు.తడి, పొడి చెత్తను వాహనాల ద్వారా ఇళ్ల నుంచి మాత్రమే సేకరించాలని, వీధుల్లో వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాలను గుర్తించి స్థానికులను హెచ్చరించాలని సూచించారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ సూపర్వైజర్ లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

పార్లమెంటు సమావేశంలో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 4వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పైన కేంద్రంలో ప్రతిపక్ష మైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పాలక, ప్రతిపక్ష పార్టీలు ఎస్సీ వర్గీకరణ పై ఒత్తిడి పెంచాలన్నారు. దీక్షలో ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ,,ఎంఎస్పీ జిల్లా కో కన్వీనర్ కోళ్లగట్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సూరిపాక ఉదయ్ కష్ణ మాదిగ,ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు గంగపట్ల లక్ష్మమ్మ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు నందిపోగు వెంగళరావు మాదిగ,ఎంఎంఎస్ జిల్లా కో కన్వీనర్ మంద సుజాత ఉన్నారు.

జిఒ నెంబరు 107,108లు ఉపసంహరించుకోవాలి

సిఎంకు ప్రజారోగ్య వేదిక లేఖ

ప్రజాశక్తి-నెల్లూరు

వైద్యరంగంలో రాష్ట్ర పభుత్వం విడుదల చేసిన జిఒ నెంబరు. 107,108 ల ఉపసంహరించాలని కోరుతూ సిఎంను అభ్యర్థిస్తూ ప్రజారోగ్యవేదిక రాష్ట్ర కమిటీ ఒక లేఖను పంపించింది. ఆ లేఖను పత్రికలకు మంగళవారం విడుదల చేసింది. ఐదు కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను స్థాపించడంలో ఎపి ప్రభుత్వం తిరుగులేని నిబద్ధతకు, దూరదష్టితో కూడిన చొరవకు హదయపూర్వక అభినందనలు తెలిపింది. ఈ నెల 14వ తేదిన మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం రాష్ట్ర ఆరోగ్య సంరక్షణ వైద్య విద్యా రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నెంబరు 107,108లను ఉపసంహరణకు సంబంధించిన తాము గతంలో చేసిన అభ్యర్థినపై దృష్టి సారించాలని కోరింది. మెడికల్ కాలేజీలలో 50 శాతం సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్‌గా కేటాయించడం తీవ్రమైన ఆందోళనకుగురి చేస్తుందన్నారు. సమాజంలోని ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు, పేద, మధ్యతరగతి అణగారిన కుటుంబాలకు చెందిన అనేక మంది అర్హులైన విద్యార్థులు రిజర్వేషన్ అవకాశం దెబ్బతిని, ఆర్థిక పరిమితుల కారణంగా వారు ఈ అవకాశాన్ని కోల్పోకూడదని అభిప్రయాపడింది. ఈ ఐదు వైద్య కళాశాలల ప్రారంభోత్సవం సందర్భంగా అధికారికంగా జిఒలను రద్దు చేస్తు ప్రకటన చేయాలని కోరింది.

బీమాపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజలకు ఆర్థిక భద్రత, మెరుగైన భవిష్యత్తుకు ఎంతో అవసరమైనదని ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఎమ్‌డి మహేశ్‌కుమార్ శర్మ పేర్కొన్నారు. నగరంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఫైనాన్షియల్ ఇమ్యూనిటీ స్టడీ 3.0 విడుదలలో భాగంగా తమ కంపెనీ ఆధ్వర్యంలో దేశంలోని ప్రజలపై ఓ సర్వే నిర్వహించిందన్నారు. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పాలసీదారుల కలలను సహకారం చేయడమేనన్నారు. వినియోగదారులు ప్రధానంగా వైద్య ఖర్చుల నుంచి బయటపడేందుకు, భవిష్యత్తు కోసం బీమా తీసుకుంటున్నారన్నారు. బీమాపై ప్రజలకు అవగాహన కలుగు తుందన్నారు.

ఎత్తిపోతల పథకం పరిశీలన

ప్రజాశక్తి -పొదలకూరు :ప్రభుత్వంపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఓ పథకం ప్రకారం కథనాలు అల్లి దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కండలేరు ఎడమ గట్టు కాలువపై ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాన్ని మంగళవారం ఆయన మీడియా, రైతుల సమక్షంలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కరెంట్ బిల్లులు చెల్లించక పోవడం వల్ల కరెంటు కట్ చేశారంటూ, అందువల్ల చుట్టుపక్క రైతులకు సంబంధించిన పంటలు ఎండిపోయాయని సోమిరెడ్డి దుష్ప్రచారం చేశారని దుయ్యబట్టారు.ఉద్యానవన శాఖ అధికారులు మండల స్థాయి అధికారులు ఉన్నారు.

ప్రణాళికాబద్ధంగా భూ సర్వే

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :సమగ్ర భూసర్వే కార్యక్రమాన్ని ప్రణాళికాయుతంగా ప్రభుత్వం వేగవంతం చేసిందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పూర్ణిమ తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టత్మాకంగా భావిస్తోందన్నారు. అందుకోసం ప్రత్యేకంగా రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లను నియమించిందని పూర్ణిమ చెప్పారు. తహసీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు, విఆర్ఒలకు జగనన్న శాశ్వత భూ హక్కు, భూసర్వే కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర భూ సర్వే నిర్వహణ ప్రక్రియను పరిశీలిస్తున్నట్లు స్పెషల్ కలెక్టర్ పూర్ణిమ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ లావణ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని పోట్లూరులో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తెట్టు సెక్టార్ పరిధిలో ఉన్న కార్యకర్తలు ఈనెల 30వ తేదీన పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించాలని సూపర్‌వైజర్ కామేశ్వరి తెలిపారు. ఈ సదస్సుకి తల్లులు పిల్లలు గర్భవతులు బాలింతలు అంగన్వాడి కార్యకర్తలు ఎస్.కె అమిరునిస కష్ణకుమారి రమాదేవి మహిళా పోలీసులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు :నగరంలోని వెంకటేశ్వరపురం సెక్టార్ లోని అంగన్‌శాడీ సెంటర్ జనార్దన్ రెడ్డి కాలనీ -4 సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ రాజ్యం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో అందజేసే వైఎస్ఆర్ సంపూర్ణ బాలామతంలో ఎక్కువ మోతాదులో పోషకాలు ఉన్నాయని, వీటిని బాలింతలు గర్భిణీలు తప్పక తీసుకోవాలని వారు కోరారు. వైసిపి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దేశ్ కుమార్ అంగన్వాడీ టీచర్లు అరుణ, మాధవి లత, మాధవి, శైలజ, మల్లమ్మ స్పందన ఫాతిమా శాంతి ఎం ఎస్ కే లు అమన్ సురేఖ హిమజ శ్రావణి ఉన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభం

నెల్లూరు :ఎపి ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా కమిటీకి సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనునట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉడతా రామకష్ణ, పిగిలం నాగేంద్ర సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకర్లసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సెప్టెంబర్ 16,17 తేదీలో నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం, ఎల్.ఐ.సి. ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న 'స్పైడ్ న్యూస్' మాస పత్రిక కార్యాలయంలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోశాధికారి తుమ్మా రమేష్, రాష్ట్ర నాయకులు పి.జే.రమేష్ రెడ్డి, ఎస్డీ జావీద్, సలహాదారు జి.ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు సి.హెచ్. సరళమ్మ, డి. వరప్రసాద్ ఉన్నారు.

'జగనన్న సురక్ష' అమలుపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, వారి ఆరోగ్య అవసరాలను తీర్చడమే 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రధాన లక్ష్యమని అందుకు అనుగుణంగా జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు విధులు నిర్వహించాలని స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కామేశ్వరప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎం అండ్‌హెచ్‌ఒ డాక్టర్ ఎం.పెంచలయ్య అధ్యక్షతన జిల్లా వైద్యాధికారులతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలుపై కో ఆర్డినేషన్ సమీవేశం నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ ఎం.పెంచలయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించేందుకు ఇంంటింటి ప్రచారం , సంప్రదింపులు, చికిత్స, రిఫెరల్ కోసం వైద్యశిబిరాలు ఏర్పాటు వంటివి చేయాలన్నారు. అందులో భాగంగా ఈ నెల 15వ తేది నుంచి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే విధంగా 30వ తేదిన ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు పక్కా ప్రణాళిక సిద్ధం చేసు కోవాలన్నారు. డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, డిఎల్ఎటిఒ డాక్టర్ ఖాదర్‌వల్లి, ఆత్మకూరు జిల్లా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ శేషారత్నం, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి.ఎల్ దయాకర్, డాక్టర్ సుదీర్‌కుమార్, డాక్టర్ రమేష్, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టనుందని ఎంపిడిఒ కన్నం హేమలత పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఎంపిడిఒ సమావేశ మందిరంలో జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఈ నెల సురక్ష క్యాంపెయిన్ 15 నుంచి ప్రారంభమవుతుందన్నారు. వాలంటీర్లు తమ పరిధిలోని గహాలను సందర్శించి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. తహశీల్దార్ లావణ్య, ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి, వరిగొండ మెడికల్ ఆఫీసర్ నరసింహారావు, కోడూరు మెడికల్ ఆఫీసర్ భానుప్రియ, ఎంఇఒ జయరాం రెడ్డి ఉన్నారు.



సమీక్షిస్తున్న వైద్యాధికారులు

చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు

ప్రజాశక్తి-కొడవలూరు

రాష్ట్రంలో 144 సెక్షన్ అమల్లో ఉంటే అక్రమ కేసులతో చంద్రబాబుపై కోర్టు తీర్పురాగానే వైసిపి ఎంఎల్ఎలు వారి కుమారులు, నాయకులు రోడ్లపై కొచ్చి డ్యాన్సులు వేస్తుంటే అధికారులు ఏంచేస్తున్నారని, వైసిపి నాయకులకు ఆంక్షలు వర్తించవా అని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. మండలంలోని నార్తు రాజుపాలెంలోని స్వగృహ కళ్యాణమండపంలో కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించడంతో, కేంద్రప్రభుత్వం అవార్డులు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. అటువంటి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందంటూ వైసిపి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి, నలభై సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఎటువంటి అవినీతి మచ్చలేని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు.సమావేశంలో మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, కష్టచైతన్య, గరికపాటి రాజేంద్రకుమార్, ఇంతా మల్లారెడ్డి, నాశం ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-సంగం

స్థానిక గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ భవనాన్ని, గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 61 శాఖా గ్రంథాలయాలు, రెండు విలేజ్ గ్రంథాలయాలు ఉన్నాయన్నారు. డిసెంబర్ లోపు విద్యార్థులకు అవసరమైన కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించి అన్ని రకాల పుస్తకాలను అందుబాటులోకి తెస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన గ్రంథాలయాన్ని అన్ని వసతులతో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.



బడి బయట పిల్లలను బడిలో చేర్చండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

బడి బయట పిల్లలను బడిలో చేర్చడానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జి.ఇ.ఆర్ సర్వేపై మంగళవారం కమిషనర్ బి.నాగేశ్వరావు ఎ.సి.ఎస్.ఆర్ కాలనీ సచివాలయం, ఆర్.డి.ఒ ఆఫీస్ సచివాలయం సిబ్బంది వలంటీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబయట పిల్లలందరినీ బడిలో చేర్చేందుకు సచివాలయం సిబ్బంది, వలంటీర్లు కలిసి సమిష్టిగా పని చేయాలని ప్రతి ఒక్కరినీ కలుపుకొని పిల్లలందరూ బడిలో చేరే వరకు ప్రతిరోజు ఒక స్పెషల్ డ్రైవ్‌లాగా పని చేయాలని తెలియజేశారు. సాధ్యమైనంత ఎక్కువ మంది బడిలో ఉండేటట్లుగా చూసి చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేయించి వలంటీర్ల యాప్‌లో గ్రీన్ టిక్ ఉండేలాగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. స్కూలు మానేసిన 15 సంవత్సరాల పైబడిన వారిని ఓపెన్ స్కూల్, ఓపెన్ కాలేజీలలో చేర్పించడానికి తల్లిదండ్రులతో, విద్యార్థులతో మాట్లాడి వారిని బడిలో చేర్చే విధంగా చూడాలని తెలియజేశారు. కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ దృష్టి నిలిపి ప్రగతి సాధించి ఆత్మకూరు మున్సిపాలిటీని ముందంజలో ఉంచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

నూతన పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

స్థానిక 22వ వార్డులో "డాక్టర్ వైఎస్ఆర్ నూతన పెన్షన్ల పంపిణీ" కార్యక్రమాన్ని వార్డ్ ఇన్‌ఛార్జి వైసిపి జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్న ఆంజనేయులు మంగళవారం స్థానిక సచివాల యంలో నూతన పింఛన్ల పంపిణీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు ఆసరాగా డాక్టర్ వైఎస్ఆర్ పెన్షన్లు పేదలకు ఎంతో ఆసరాగా ఉపయోగపడుతుందన్నారు. స్థానిక శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సహకారంతో 22వ వార్డులో నూతనంగా 30 మందికి వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎస్.రమణమ్మ, ఎస్‌డి సాహిన, చలమయ్య, గోఫూర్ జాన్, దానం విజయమ్మ తదితరులకు పంపిణీ చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ప్రతి పేదవారికి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ముందు కొనసాగుతుందన్నారు. 22వ వార్డులో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందుతుందని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రతి పేదవాడిని ఆదుకోవాలన్నారు. సంకల్పంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీలు కతీతంగా ముందుకు సాగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలు అందించడంలో సచివాలయ సిబ్బంది వలంటీర్లు ముందుండాలని సమన్వయంతో పనిచేసి పార్టీకి మంచి పేరు తేవాలని, కావలి ఎంఎల్ఎగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని మూడోసారి గెలిపించుకొనేందుకు సంకల్పంతో ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది బి.సురేష్, మల్లికార్జున, వార్డు వలంటీర్లు హైమావతి, రామ్ దుర్గ, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

నేడు టిడిపి రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి-కావలి

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యాలయం వద్ద 9 గంటలకు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టబడునని పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. కావున కావలి పట్టణంలోని టిడిపి కుటుంబ సభ్యులందరూ తప్పక కార్యక్రమంలో పాల్గొని దీక్షను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

హెచ్‌ఎంకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-కొడవలూరు

మండలంలోని వెంకన్నపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాటిపర్తి వెంకటేశ్వర్లుకు ఎన్‌సిఇఆర్‌డి నుంచి ప్రశంసా పత్రం లభించింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో జి20 శిఖరాగ్ర సదస్సు విజయవంతంగా నిర్వహించినందుకు గాను కేంద్రం విద్య మంత్రిత్వ శాఖ ఆన్ లైన్‌లో క్విజ్ నిర్వహించింది. ఇందులో హెచ్‌ఎం. వెంకటేశ్వర్లు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జి20రాగ్ర సదస్సు మన దేశంలో జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఒకే భూమి ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు అనే భారత్ దేశం ప్రతినిధులందరి మధ్య బలంగా ధ్వనించిందని పేర్కొన్నారు.

పారిశుధ్య సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు స్థానిక ఎంఇఒ కార్యాలయంలో పారిశుధ్య సామగ్రి పంపిణీ చేశారు. ఈ సామగ్రిని ఎంఇఒ జి.వసంతకుమారి ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు మంగళవారం అందజేశారు. మండలంలో 80 ప్రభుత్వ పాఠశాలలుండగా వాటిలో 160 మరుగుదొడ్లు ఉన్నాయి. వీటికి అవసరమైన అన్ని రకాల పారిశుద్ధ్య సామగ్రిని ప్రభుత్వం సరఫరా చేసింది. కొడవలూరు హైస్కూల్ హెచ్‌ఎం కె.వెంకటేశ్వర్లు, పిఆర్‌పిలు ఎం.దయాకర్, పెంచలరావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై అవగాహన

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ, మెడికల్ ఆఫీసర్లు ఎంఇఒ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు ఎంఎల్‌పి హెచ్‌లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 30వ తేదీ నుండి ప్రారంభించబడుతుందని తెలిపారు. దానికి 15 రోజులు ముందుగా వలంటీర్ల ద్వారా మండలంలోని అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలోని సచివాలయ పరిధిలోని గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా వలంటీర్లు ఆరోగ్యశ్రీ ఆరోగ్య ఆసరా అనే కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. తదుపరి ఎఎన్ఎంలు ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది రెండు టీములుగా ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్య వివరాలు నమోదు చేస్తారన్నారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. షెడ్యూల్లో పేర్కొనబడిన విధంగా తేదీల్లో ఆ విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో సచివాలయ పరిధిలో నిర్వహించే తేదీలను ముందుగా తెలియజేస్తారన్నారు. ఈ క్యాంపులకు ప్రత్యేక డాక్టర్ బృందం హాజరై అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. ఎవరైనా వ్యాధి తీవ్రతను బట్టి అవసరమైన చికిత్స నిమిత్తం సంబంధిత హాస్పిటల్స్‌కు పంపిస్తామన్నారు. మండలంలో ఉన్న పది విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో తెలియజేసిన షెడ్యూల్ ప్రకారం తేదీలలో క్యాంపులు నిర్వహిస్తారని తెలిపారు. కాబట్టి ప్రజలందరూ ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవడానికి వీలుగా వలంటీర్లు ద్వారా ప్రతి ఇంటికి సమాచారం అందజేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదేవిధంగా క్యాంపు నిర్వహణ రోజు తగు ఏర్పాటు చేసి అసౌకర్యం లేకుండా చక్కగా నిర్వహించడానికి ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని అందరూ సచివాలయ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్లు మాట్లాడుతూ ఎఎన్ఎంలు మెడికల్ సిబ్బంది గృహాలను సందర్శించినప్పుడు నిర్వహించాల్సిన టెస్టుల వివరాలు క్యాంపు రోజు వారు రావడానికి టోకెన్లు అందజేసి సహకరించాలన్నారు. అదేవిధంగా వారిని ప్రత్యేక వైద్యం దగ్గర హాజరు పరిచి వారు తగు ట్రీట్‌మెంట్ పొందే విధంగా సహకరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు టిజే దేవానంద్, అనూష, ఎంఇఒ నజీర్ బాషా, ఇఒపిఆర్‌డి ఉషారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కేశవ నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకంపై డాక్టర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, ఆరోగ్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 15వ తేదీ నుండి వలంటీర్, ఎఎన్ఎంలు సచివాలయ పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం గూర్చి వారికి వివరించి అక్కడే అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మెడికల్ క్యాంపు జరిగే తేదీని వారికి తెలిపి వారిని ఆరోజు సచివాలయ పరిధిలో డాక్టర్లు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్థారన్నారు.

అనంతసాగరంలో..

ఎంఎల్‌ఎకు సమస్యను తెలియజేస్తున్న బాధితులు

బిజెపి నాయకులు బెదిరిస్తున్నారు సారూ..

ప్రజాశక్తి-కావలి

తమ ఇళ్లను ఖాళీ చేయాలని ఓ బిజెపి నాయకుడు తమను బెదిరిస్తున్నారని బుడంగుంట ఎస్‌సి కాలనీవాసులు ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. స్థానిక బుడంగుంట ఎస్‌సి కాలనీలో మంగళవారం జరిగిన గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లిన ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి అక్కడ ప్రజలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఎంఎల్ఎ అక్కడున్న ప్రజలను ఏమైనా సమస్యలున్నాయా.. అని అడిగి తెలుసుకుంటుండగా అక్కడ జీవిస్తున్న గిరిజన ప్రజలు ఎంఎల్ఎ వద్ద వారి సమస్యను వివరించారు. ఎంఎల్ఎ సారూ.. ఇక్కడ గుడిసెలు వేసుకుని తాము జీవిస్తూ ఉంటే బిజెపి నాయకుడు పర్సు వెంకటేశ్వర్లు అనే వ్యక్తి గుడిసెలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని.. లేకుంటే అంతు చూస్తానంటూ బెదిరిస్తున్నారని ఎంఎల్ఎ దృష్టికి వారి సమస్యను తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎవరూ ఖాళీ చేసి వెళ్లాల్సిన అవసరం లేదని తహశీల్దారుతో మాట్లాడి పట్టాలు ఇప్పించి ఇల్లు కట్టిస్తానని హామీనిచ్చారు. ఎవరైనా వచ్చి బెదిరిస్తే పోలీస్ కేసు పెట్టండని, నాయకులు, వలంటీర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారంటూ భరోసానిచ్చారు. ఎంఎల్ఎ హామీని ఇవ్వడంతో అక్కడ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఎ రామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరెక్టర్ వి ఆంజనేయులు

7 అక్షరాస్యత కేంద్రాలు స్థాపన

ప్రజాశక్తి-సంగం

సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్‌మేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ, కర్నూలు అధ్వర్యంలో డి.ఇ.ఎ. ఫండ్ - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు సౌజన్యంతో జిల్లాలో ఏడు ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలను స్థాపించినట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాల ప్రాజెక్ట్‌కు జిల్లా నోడల్ ఆఫీసర్‌గా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉంటారని తెలిపారు. ప్రతి ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలలో ఇద్దరు కౌన్సిలర్స్ ఉంటారన్నారు. వారు వివిధ గ్రామాలలో సామాన్య ప్రజానికానికి బ్యాంకింగ్ పథకాలపై, సామాజిక భద్రతా పథకాలపై, డిజిటల్ బ్యాంకింగ్‌పై, ప్రయివేటు ఆర్థిక సంస్థల మోసాలపై, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలపై, రిజర్వ్ బ్యాంక్ అంబుడ్స్‌మెన్‌పై అవగాహన కల్పిస్తారని తెలిపారు. అంతే కాకుండా బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్ విషయంలో, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, సురక్ష యోజన, జీవన్ జ్యోతి యోజన, ఈ- శ్రమ్ కార్డ్, అభ కార్డ్ వంటి పథకాలను ప్రజలు పొందడానికి అప్లికేషన్ పూర్తి చేయడంలో బ్యాంక్ దగ్గరకు తీసుకెళ్లడంలో తమ కౌన్సిలర్స్ సహాయ సహకారాలు చేస్తారని తెలిపారు. తమ కౌన్సిలర్స్ ఈ సేవలను పూర్తి ఉచితంగా చేస్తారన్నారు. ఎలాంటి ఫీజులు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. సున్నితమైన అంశాలైన బ్యాంక్ అకౌంట్ నెంబర్లు, ఎటిఎం కార్డ్ నెంబర్లు, ఆధార్ కార్డు నెంబర్లు, పిన్ నెంబర్లు, ఒటిపి నెంబర్లు తమ కౌన్సిలర్స్ అడగరని తెలిపారు. ఎలాంటి ఫింగర్ ప్రింట్స్ తీసుకోరన్నారు. ఆన్‌లైన్ బ్యాంకిగ్ మోసాలు జరిగినపుడు ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేస్తారన్నారు. తమ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల కౌన్సిలర్స్ ఉచితంగా అందించే ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక మోసాలకు గురి కావొద్దని, ప్రభుత్వ ఆర్థిక పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వలంటీర్లతో తహశీల్దారు సమీక్ష

ప్రజాశక్తి-సంగం

సంగం సచివాలయంలో తహశీల్దార్ నాగరాజు సచివాలయం సిబ్బంది, వలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల అమలు తీరు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గడపగడపలో వచ్చిన సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా రేషన్ కార్డుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒలు జానకీ రామ్, మల్లయ్య, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కత్తి శ్రీనివాసులు

నారయ్య మూడో వర్ధంతి

ప్రజాశక్తి-కోవూరు

సిపిఎం సీనియర్ నాయకులు పరుచూరి నారయ్య మూడో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గూడ్స్‌షెడ్ లోడింగ్ అండ్ అన్‌లోడింగ్ ఆధ్వర్యంలో స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య కళ్యాణమండపంలో ఘనంగా జరిగింది. నారయ్య చిత్రపటానికి సిపిఎం నాయకులు, గూడ్స్‌షెడ్ వర్కర్లు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, నాయకులు వెంకటరత్నం, గూడ్స్‌షెడ్ కార్యదర్శి మూలం ప్రసాద్, పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు వేణు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌బీ, నారయ్య సతీమణి పరుచూరి కుమారమ్మ, గూడ్స్ షెడ్ వర్కర్లు పాల్గొన్నారు.

15లోపు ఈ-పంట నమోదు చేయాలి

ప్రజాశక్తి-కావలి రూరల్

ఈ ఖరీఫ్‌కు సంబంధించి పంట విస్తీర్ణం దాదాపు 26 వేల ఎకరాలు ఉందని, ప్రతి రైతు దగ్గర నుండి వాళ్ల వేసిన పంట ఏ రకం వేశారనేది మొత్తం ఈ-పంటలో నమోదు 15వ తేదీలోపు చేయాలని వ్యవసాయ శాఖ ఎడిఎ సిహెచ్ నాగరాజు తెలిపారు. ఏ పంట అయితే ఈ క్రాప్‌లో బుక్ చేశామో దాన్ని మళ్లీ ఈ కెవైసి చేయాలని రైతుల దగ్గరికి వ్యవసాయ సహాయకులు ఆర్‌బికె సభ్యులు వస్తారని ప్రతి రైతు బయోమెట్రిక్ ద్వారా వేలిముద్ర వేయాలని లేదా గ్రామ వ్యవసాయ సహాయకులు ఫోన్ చేసినప్పుడు ఓటీపీ ద్వారా రైతు సమాచారం ఇచ్చినట్లయితే మీరు వేసిన పంటను ఈ కెవైసి ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. దాని ద్వారా రైతుకి ప్రభుత్వం నుండి వచ్చే బీమా అనేది ఇస్తున్నట్లు, మరి పంట నష్టపోయినప్పుడు ఈ బీమా అనేది రైతుకు వర్తిస్తుందని తెలిపారు. కాబట్టి తప్పనిసరిగా ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించడం ద్వారా వారికి ఈ బీమా ప్రీమియం వస్తుందన్నారు. ఈ పంట నమోదులో ఎవరైతే రైతు పేర్లు నమోదు అవుతాయో వాళ్లకి మాత్రమే ఈ ప్రీమియం వస్తుందని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో ఏదైనా పంట నష్టం జరిగినట్లు అయితే అందరికీ బీమా వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి తప్పనిసరిగా ఇంకా ఎవరైతే ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. నమోదు చేయించుకున్న ప్రతి రైతు కూడా తప్పనిసరిగా ఈకెవైసి బయోమెట్రిక్ ద్వారా వేలిముద్ర గాని లేదా ఓటీపీ ద్వారా సమాచారం ఇచ్చినట్లయితే అది ఈ పంట నమోదు పూర్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమం 15వ తేదీ వరకు జరుగుతుందని, కాబట్టి ఇప్పటికే వ్యవసాయ సహాయకులు దాదాపు 90 శాతం వరకు ఈ పంట నమోదు పూర్తి చేశారని తెలిపారు. 50 శాతం వరకు ఈ కెవైసి జరుగుతుందని మిగతా 50 శాతం ఈ మూడు రోజుల్లో కంప్లీట్ చేయాలి కాబట్టి ప్రతి రైతు కూడా సహకరించి ఈ బయోమెట్రిక్, వేలిముద్ర, ఓటీపీ, ద్వారా సమాచారం ఇచ్చినట్లయితే మొత్తం కూడా పూర్తి చేస్తామన్నారు.

యోమెట్రిక్‌తో వేదముద్ర సేకరిస్తున్న ఆర్‌బికె సిబ్బంది

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఫ్రెండ్స్ క్రికెట్ అసోసియేషన్ వారి నిర్వహణలో నాలుగు రోజులపాటు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విజేతులకు, రన్నర్స్‌కు మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం నిర్వహించారు. పట్టణంలోని ఎస్ఆర్‌జె డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ నాలుగు రోజులపాటు నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో డిగ్రీ, ఇంటర్మీడియట్, పదవ తరగతి విభాగాలలో గెలిచిన విజేతలకు, రన్నర్స్‌కు ఆత్మకూరు లయన్స్ క్లబ్ నిర్వాహకులు ప్రెసిడెంట్ మెంటా వెంకటేశ్వర్లు, సెక్రటరీ సంతోష్ కుమార్, ట్రెజరర్ సోమిశెట్టి కిరణ్ కుమార్ బహుమతులు గా మెడల్స్, అందించారు. ఈ టోర్నమెంట్లో విజేతలుగా డిగ్రీ విభాగంలో ఎస్ఆర్ కాలేజీ విద్యార్థులు, ఇంటర్మీడియట్ విభాగంలో బిఎస్ఆర్ కాలేజీ విద్యార్థులు, పదో తరగతి విభాగంలో సెయింట్‌మేరీస్ స్కూల్ విద్యార్థులు గెలుపొందగా వారికి బహుమతులు అందజేశారు. మేధా స్కూల్, బిఎస్ఆర్ కాలేజ్, ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. నాలుగు రోజులపాటు క్రికెట్‌తో పాల్గొన్న టీం సభ్యులందరికీ కావాల్సిన వసతులను లైన్స్ క్లబ్ ఆత్మకు నిర్వాహకులు అందజేశారు. ఈ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సెయింట్ మేరీస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి, సిస్టర్ జెన్నీఫర్, లైన్స్ క్లబ్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కప్ అందుకున్న విజేతలు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలోని నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నియమాలను పాటించడంతో ప్రమాదాలను నివారించవచ్చన్నారు. మోటార్ బైక్ నడిపే వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇయర్ ఫోన్స్ ఉపయోగించరాదని, కారు నడిపే డ్రైవర్ సీట్ బెల్ట్ ధరించాలన్నారు. అలాగే లారీ డ్రైవర్లు పరిమితికి మించి లోడు వేయరాదని, అలా అధికలోడుతో వెళ్తున్నందున బ్రేకులు పడక ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. మోటార్ బైక్ నడిపే వ్యక్తి, కారు లారీ డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడప రాదని, అలా నడిపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిబ్బంది ఉన్నారు.

నేటి నుంచి క్రీడాపోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 13వ తేదీ నుండి మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ నజీర్, పాఠశాల హెచ్‌ఎం అనంతలక్ష్మి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ స్కూల్ గేమ్ క్రీడా పోటీలలో కబడ్డీ, ఖోఖో, త్రో బాల్, వాల్ బ్యాడ్మింటన్, యోగా, వాలీబాల్, షటిల్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్‌లో అండర్-14, -17 బాల బాలికలకు ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. మండల స్థాయిలో రాణించిన వారిని నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పోటీలలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని పిడిలు తిరుపతయ్య, సురేష్ ప్రకటన ద్వారా తెలియజేశారు. వివరాలకు ఫోన్ 8008685873 నెంబర్‌కు సంప్రదించగలరని తెలిపారు.

లక్ష కుంకుమార్చన

ప్రజాశక్తి-కావలి

ముసునూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం ఉదయం 9 గంటలకు బ్రాహ్మణ మహా సంఘం నిర్వహణలో నెల్లూరు బ్రాహ్మణ సేవా సమితి వారిసహకారంతో ఆలయ ప్రధాన అర్చకులు తెలికేపల్లి భాస్కర్ శర్మ (బాలు స్వామి) ఆధ్వర్యంలో మంగళ గౌరీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. మహిళలందరూ ఈ పూజలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పూజలో పాల్గొన్న సుమారు 100 మందికి భోజనం వసతి ఏర్పాటు చేశారు. అమ్మవారి రూపు, పూజా ద్రవ్యాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పి.వి.ఎస్.ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, బ్రాహ్మణ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడ్లదొన వాసు దేవరావు, రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ఇసుకపల్లి కామేశ్వర కామేశ్వర ప్రసాదు, మహిళా సంఘం సెక్రటరీ వారి బృందం నెల్లూరు నుండి వచ్చి పూజలో పాల్గొన్నారు.

ఎస్‌సి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి - కావలి

18వతేదీనుండి జరుగనున్న అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లో ఎస్.సి. రిజర్వేషన్లకు చట్టబద్ధతను కల్పించాలని, బి.జె.పి. మాదిగలకు ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని మంద కృష్ణమాదిగ ఆదేశాలతో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా కావలి నియోజకవర్గస్థాయి "రిలే నిరాహార దీక్షలు" తహశీల్దారు కార్యాలయం ఎదురుగా ట్రంకురోడ్డుపై మంగళవారం ప్రారంభించారు. ఈ దీక్షలో ఎంఎస్‌పి నియోజకవర్గం కన్వీనర్ అక్కిలిగుంట ఏసుమాదిగ, మండల కన్వీనర్ కత్తి శివయ్యమాదిగ, బోగోలు మండల ఇన్‌ఛార్జి ఐ.మహేష్‌మాదిగ, కర్రా మల్లికార్జున, సాంబశివరావు(ఇస్కపల్లి), ఎం.ఇ.ఎఫ్ జాతీయ నాయకులు మందా వెంకటేశ్వర్లు, ఎంఎస్‌పి జిల్లా నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు దీక్షాదారులకు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి 2014 ఎన్నికల మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని నేటికి 9సంవత్సరాలు కావస్తున్నా వర్గీకరణ చేయకుండా, నిర్లక్ష్యం వహిస్తూ, ఎలాంటి పోరాటాలు, ఉద్యమాలు చేయని అనేక బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టుకుని, ఆమోదాలు చేసుకుని, నేటికి 29 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించక, మాదిగలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతూ, మాదిగలకు అన్యాయం చేయడం జరుగుతుందన్నారు. 18నుండి 22వరకు జరిగే అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే బిజెపి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బోగోలు, అల్లూరు, కావలి మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న ఎం.ఆర్.పి.ఎస్.నేతలు

ఎస్‌పిడిసిఎల్‌లో ఉన్నతాధికారుల బదిలీలు

ప్రజాశక్తి - కావలి

ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్.)లో నెల్లూరు సూపరింటెండింగ్ (ఆపరేషన్) ఇంజినీరు బి.వెంకటసుబ్బయ్యను తిరుపతి ఎనర్జీఆడిట్, కార్పొరేటివ్ కార్యాలయ జనరల్ మేనేజర్‌గా పదోన్నతిపై బదిలీ చేశారు. ఆయన స్థానంలో పుంగనూరు సూపరింటెండింగ్ (ఎలక్ట్రికల్) ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పనిచేస్తున్న వి.విజయన్‌ను నెల్లూకు బదిలీ చేశారు. కావలి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ (ఆపరేషన్) ఇంజినీరుగా పనిచేస్తున్న కె.విజయకుమార్‌రెడ్డిని ఇటీవల కావలి డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కోవూరు డివిజన్‌కు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆపరేషన్)గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో నెల్లూరు ఇ.ఎ.ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పనిచేస్తున్న కె.ఎస్.బెనర్జీని కావలి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా బదిలీ చేసినట్లు తిరుపతి సి.ఎం.డి. కె.సంతోషరావు ఆదేశాలు జారీచేశారు.

జిఇఆర్ సర్వే నాణ్యతగా ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలో జరిగే జిఇఆర్ సర్వే నాణ్యత నిజాయితీగా ఉండాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల అభివృద్ధి అధికారిణి దేవరకొండ ఈశ్వరమ్మ అధ్యక్షతన సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు సిఆర్‌ఎంటి క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లతో గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో సర్వేపై జిఇఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో సర్వే నాణ్యతగా చేయాలని వలంటీర్లు సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు వారికి కేటాయించిన గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయవలెనని సూచించారు. ఐదు సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసు లోపల ఉన్న వారు ఎవరు కూడా బడి బయట ఉండకుండా వారిని రెగ్యులర్ పాఠశాలల్లో లేదా ఓపెన్ స్కూల్లో నమోదు చేయించాలని తెలియజేశారు. 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులను ప్రభుత్వ హై స్కూల్స్‌లో చెర్పించి వారు పరీక్షలకు హాజరయ్యే విధంగా చూడాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.